# <u>పత్రికా ప్రకటన</u>

తేది.26.05.2018.

## <u>ఇనుప వస్తువులు దొంగతనానికి పాల్పడే ఇద్దరు నిందితులు అరెస్ట్</u>

***వారి వద్దనుండి 2 నేరాలలో సుమారు రూ.16 వేలు విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.26.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, సొరంగం స్క్రాప్ షాపు సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని మరియు ఒక ఆడ మనిషిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరిద్దరు విజయవాడ నగరంలో వివిద ప్రాంతాలలో తిరుగుతూ ఐరన్ రాడ్లు, కరెంట్ వైర్లను దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని, వారి వద్దనుండి సుమారు రూ. 16 వేలు విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుని వివరాలు :</u>**

1) విజయవాడ, అరండల్‌పేటకు చెందిన పాలగర్ల శ్రీను (27)
2) విజయవాడ, వాంబే కాలనీకి చెందిన వెలెవల బాల కోటి (40)

విచారణలో... పై నిందితులు విజయవాడ పరిసర ప్రాంతాలలో చెత్త కాగితాలు ఏరుకుంటూ చేతికి అందిన ఐరన్ మరియు కరెంట్ వైర్లను దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో వీరిద్దరు కలసి సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యావారి వీధిలో డ్రైనేజ్ పనులకు సంబందించిన ఐరన్ ప్లేటులను ఐరెన్ జాకీలను దొంగిలించడం జరిగింది. పై నేరంతో పాటు అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాజరాజేశ్వరీ పేటలో క్రొత్తగా నిర్మిస్తున్న భవనం వద్ద ఉన్నటువంటి ఐరన్ రాడ్డులు మరియు కరెంట్ వస్తువులను దొంగిలించడం జరిగింది.

ఈ రోజు దొంగిలించిన ఐరన్ వస్తువును మరియు కరెంట్ వస్తువులను టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, సొరంగం స్క్రాప్ షాపు సమీపంలో అమ్మడానికి ప్రయత్నిస్తుండగా సిసియస్ పోలీసువారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు నిందితుడిని ది.26.5.18వ తేది అరెస్ట్ చేసి వారి వద్దనుండి సుమారు రూ. 16 వేలు విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--